కామెడీ కథ

'విచిత్ర' అనే వారపత్రికకు కామేశం రెగ్యులర్ పాఠకుడు. అతనికి ఒక చిరకాల వాంఛ వుంది. అదేంటంటే ఒక గొప్ప రచయితగా పేరు తెచ్చుకోవాలని. అతనికి కథలు రాయాలన్న ఇంట్రస్టున్నా ఎలా రాయాలో తెలీక తికమకపడుతుంటాడు. ఈవారం 'విచిత్ర' పత్రికవారు ఒక విచిత్రమైన పోటీని నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అది 'ట్రాజెడీ కథల పోటీ'.

'మన దైనందిన జీవితం రోజురోజుకీ యాంత్రికంగా తయారవుతోంది. మనసారా ఏడవడం మన జీవితాల్లో కరువౌతోంది. దుఃఖం మనిషిని కృంగదీసి డైట్ కంట్రోల్ చెయ్యకుండానే సన్నబడి స్లిమ్‌గా తయారయ్యేందుకు తోడ్పడుతుంది. అందుకే పెద్దలు ఏడుపు ఏడువిధాల మేలు అన్నారు. ఈ యాంత్రిక జీవనంలో మనసారా ఏడవడం ఒక గొప్ప వరం కాబట్టి పాఠకులని 'భోరున' ఏడిపించగల సత్తావున్న రచయిత(త్రు)ల నుంచి మంచి ట్రాజెడీ కథలను ఆహ్వానిస్తున్నాం. ఉత్తమమైన ఏడుపుగొట్టు కథను వ్రాసిన రచయిత(త్రి)కి మంచి బహుమానం అందజేస్తాం'




ఆ ప్రకటన చదివిన కామేశం 'అవును, నిజమే. తనీమధ్యకాలంలో కసిదీరా ఏడ్చేవాళ్లను చూడనేలేదు. తను కూడా ఎప్పుడో చిన్నతనంలో మార్కులు తక్కువొచ్చి తండ్రి చితకబాదినప్పుడు మనసారా ఏడ్చేవాడు. ఇప్పుడా ఏడుపే కరువైంది. ఎప్పుడైనా తన శ్రీమతి అప్పడాల కర్రతో నాలుగంటిస్తే ఒకటో అరో కన్నీటిబొట్లు రాలుస్తున్నాడే తప్ప కసిదీరా ఏడ్చే అవకాశం, అవసరం తనకు రావట్లేదు. కాబట్టి ఎలాగైనా పాఠకులు గుండెపగిలి ఏడ్చేలా ఒక చక్కని ట్రాజెడీ కథను రాయాలని' మనస్సులో దృఢంగా నిశ్చయించుకున్నాడు.

ఏడుపు అంటే ఆడవాళ్లు గుర్తొస్తారు. ఆడవాళ్ల బాధ ఆడవాళ్లే అర్థం చేసుకోగలరనుకుని తన శ్రీమతి కమల దగ్గరకెళ్లాడు కామేశం. ఒకవేళ తను తప్పతాగి ఇంటికొస్తే కమల ఏవిధంగా బాధపడుతుందో ఆమె మాటల్లోనే తెలుసుకుని, తాగుబోతు భార్య పడే కష్టాల గురించి హృదయవిదారకంగా కథ రాయాలనుకున్నాడు కామేశం.

కమల అప్పడాల కర్రతో అప్పడాలు వత్తుతోంది.

''కమలా! ఫర్ ఎగ్జాంపుల్ ఇప్పుడు నాకు బాగా తాగాలనిపించిందనుకో, నీ రియాక్షన్ ఎలా వుంటుంది?'' అనడిగాడు.

వెంటనే కమల ఫ్రిజ్‌లోంచి నీళ్లసీసా తెచ్చి కామేశం చేతిలోపెట్టి ''తాగండి'' అంది.

''ఇదేమిటి?'' అనడిగాడు.

''అదే! నీళ్లు కావాలన్నారుగా'' అంది ఆశ్చర్యంగా.

''నేను మాట్లాడింది నీళ్ల గురించి కాదు. మరేమో, ఇప్పుడు నేను బార్‌కెళ్లి బాగా తాగొచ్చాననుకో. అదే బ్రాందీ, విస్కీ అన్నమాట. అలా తాగొచ్చి నిన్ను చితకబాదాననుకో'' అని కాస్సేపు ఆ సీన్‌ని ఆనందంగా ఊహించుకుని, ''అప్పుడు నువ్వు చాలా ఫీలవుతావుగా. నువ్వెలా ఫీలవుతావో ఉన్నదున్నట్టు చెప్పు. అంటే తాగుబోతు పెళ్లాంగా నువ్వు పడే కష్టాలు, సమాజానికి నీపై వున్న చిన్నచూపు లాంటివి'' అన్నాడు ఆవేశంగా కామేశం.

వెంటనే నెత్తిమీద పిడుగు పడ్డట్టై ''అబ్బా'' అంటూ మూలిగాడు. నెత్తిపై ఉసిరికాయంత బొప్పి కట్టింది. ఛ, కమల చేతిలో అప్పడాల కర్రుందన్న సంగతే పట్టించుకోకుండా ప్రొసీడైపోయాననుకుని బాధపడ్డాడు కామేశం.

''నీకు చెప్పడం ఇష్టం లేకపోతే ఇష్టం లేదనాలిగాని ఇలా నెత్తిమీద అప్పడాల కర్రతో కొట్టాలా! చూడెలా బొప్పికట్టిందో'' అన్నాడు నెత్తి రుద్దుకుంటూ.

''అది కాదండీ! మీరు గనక తాగొస్తే మీ మత్తెలా వదిలిస్తానో ప్రాక్టికల్‌గా చేసి చూపించాను. ఇక సమాజం సంగతంటారా, అది తాగుబోతుల్ని చులకనగా చూస్తుందే తప్ప తాగుబోతు పెళ్లాల్ని కాదు.''

''అది సరేగాని, భర్తని ఇలా కొట్టడం నీలాంటి పతివ్రతలకు మంచిదిగాదోయ్. పాపం చుట్టుకుంటుంది'' అన్నాడు.

''అంటే మీ ఉద్దేశంలో పతివ్రతంటే, మీరు చేసే ప్రతి అడ్డమైన పనిని ఓర్పుతో సహించడమా! భర్త ఏదైనా వెధవ పని చేస్తే నాలుగంటించి దారికి తెచ్చుకోవాలిగాని మూలన కూర్చుని ఏడిస్తే వాడు తనకిక అడ్డేలేదని రెచ్చిపోతాడు! ఒకవేళ నాలుగు తన్నాక కూడా వాడు మారలేదనుకో, తాగొచ్చి ఇంట్లో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నడంటూ పోలీస్ స్టేషన్‌కెళ్లి రిపోర్ట్ ఇస్తేసరి. వాడి తిక్క కుదురుతుంది'' అనేసి అక్కణ్ణుంచి వెళ్లిపోయింది కమల.

''ఛ! ఈ టాపిక్ మీద కథ రాయాలని తనెంత ఆనందపడిపోయాడు. చివరికి నెత్తిమీద బొప్పి మాత్రం మిగిలింది'' అనుకున్నాడు కామేశం. 'పోన్లేరా కామేశం, బెటర్ లక్ నెక్స్ట్ టైం' అంది అతగాడి అంతరాత్మ.


ఇక దేనిమీద కథ రాద్దామా అని అనుకుంటుండగా ఒక బిచ్చగత్తె ముష్టెత్తుకుంటూ కనబడింది కామేశానికి. వెంటనే ఫ్లాష్ లాంటి ఐడియా తట్టిందతనికి. ఆమెను ఇంటర్వ్యూ చేసి, ఈమె దీనగాథను కథగా రాస్తే...అలా అనుకోగానే అతనికి హుషారొచ్చేసింది. టీవీ యాంకర్ స్టైల్లో ఇంటర్వ్యూ చెయ్యడానికి ఆమెను సమీపించాడు. ఆమె చేతిలో ఒక రూపాయి బిళ్ల వేసి దానకర్ణుడిలా పోజు పెట్టాడు.

'నీదసలు ముష్టేసే మొహమేనా' అన్నట్లుగా అతనివంక చూసి ముఖం చిట్లించిందా బిచ్చగత్తె.

కామేశం ఖంగుతిని ''కొన్ని పొందాలంటే కొంత వదులుకోక తప్పదనుకుని జేబులోంచి ఐదురూపాయలు తీసి చేతిలో పెట్టాడు కామేశం. ''నేన్నీకు అమ్మలా గనబడుతున్నానా! జర మాటలు మర్యాదగా రానీయ్'' అంది కోపంగా.

''సారీ అండీ! మిమ్మల్నెలా పిలవాలో తెలీక'' అంటూ నసిగాడు. ''ఏమ్మా! సారీ ఏవండీ! మీరీ వృత్తిలో, అదే ఎన్నాళ్లనుండి ఇలా అడుక్కుంటున్నారు? అసలు మీకీ పరిస్థితెలా వచ్చింది? మీభర్త మిమ్మల్ని వదిలేసాడా లేక మీ కొడుకు, కోడలు మిమ్మల్ని ఇంట్లోంచి తరిమేసారా? అసలేం జరిగిందో చెప్పమ్మా, సారీ చెప్పండీ! మీరిలా అడుక్కోవడం చూస్తే నా గుండె చెరువౌతుంది. మీ కథ గనక రాస్తే ప్రతి పాఠకుడు భోరుమని ఏడవడం ఖాయం! అంతేకాదు మీ దీనగాథను చెప్పారంటే మీకొక జీవనోపాధిని కల్పిస్తాను. ఆ తర్వాతిలా అడుక్కోవాల్సిన అవసరముండదు'' అన్నాడు ఆవేశంగా.

''ఏందీ! ఇందాకట్నుంచి చూస్తున్నా, పిచ్చికుక్క చేత కరిపించుకున్నట్టు




ఆ వాగుడేంది! పిచ్చాసుపత్రి ను( ి పారిపోయి వచ్చినవా ఏం ె?''

''అది కాదమ్మా, సారీ అది ◌ందండీ!'' అన్నాడు కామేశ◌ం తడబడుతూ.

''ఛత్ నోర్ముయ్! నీ తీరు చ ◌స్తుంటే నేనిలా హాయిగా ◌ని కూర్చోవడం నీకు ఒప్పనట్టుంది. ఏందీ, నాః పనిప్పిస్తావు! పన్జేస్తే మహ అయితే నెలకి వెయ్యి రూపాయలొస్తయ్. అదే ◌లా అడుక్కుంటే రోజుకి ◌ందకు తక్కువ రాదు. అసలు నాకు బ్యాంక్ బా ◌న్స్ ఎంతుందో నీకు ఎరికేనా? నీలాంటి జీత గాళ్లకి నెలాఖర్లో పది రూపాయ వడ్డీకి అప్పు కూడా ఇస్తా. ◌క్కూడా అప్పు గావాలంటే చెప్పు, ఇస్తా. నెలనెల వడ్డీ ఇవ్వడానికి నువ్వు నా ◌గ్గరకు రానక్క ల్లేదు. నేనే నీదగ్గరకొస్తా. వడ్డీ ◌బ్బులిచ్చేప్పుడు నాకా పూ◌ం తిండి కూడా పెట్టాల్సుంటుంది. ఇదుగో నా ◌జిటింగ్ కార్డు. ఏ టైంలో ◌క్కడ ముష్టెత్తు కుంటానో ఇందులో వుంది. నీ ◌ డబ్బవసరమైతే నన్ను క◌ు'' అంటూ ఆ బిచ్చగత్తె వెళ్లిపోయింది.

కామేశానికి తల తిరిగిపో◌ం◌ంది. చేతిలోని విజిటింగ్ కార్డుని ఓసారి చూసుకున్నాడు. నెలాఖర్లో త ◌ కూడా ఒకట్రెండు చో◌్ల అప్పు చేస్తుం టాడు. ఇకమీదట వాళ్లనీ వీళ్లనీ ◌డిగేబదులు ఈ ముష్టిదాన్ని అప్పడిగితే సరి పోతుందనుకుని ఆ విజిటింగ్ క ర్డుని భద్రంగా దాచుకున్నా◌ు.

మరుసటిరోజు కామేశం ఆ సులో పని మానేసి కథ గ◌ రించి ఆలోచిస్తు న్నాడు. అప్పుడే ఆఫీసులోకి ◌డుగుపెడ్తున్న టైపిస్టు సుందరి అతని కంటబడింది. వె ◌టనే అతనికొక ఆలోచన తట్టింది. సాధారణంగా ఉద్యోగినుల భర్తలు అనుమానస్తులై వుంటారు. 'ఆఫీసులో ఎవరెవరితో మాట్లాడావ్? ఎవరితో తిరిగావ్? ఎందుకింత ఆలస్యమైందంటూ భార్యలను పీడిస్తుంటారు. సుందరిని కూడా ఆమె భర్త హింసిస్తున్నాడేమో' నని అనుకోగానే కామేశం కళ్లలో నీళ్లు తిరిగాయి. సుందరి విషాద జీవితాన్ని కథగా రాసి భార్యను అనుమానించేవారికి కనువిప్పు కలిగించాలి అనుకున్నాడు కామేశం ఆవేశంగా.

ఆమె అతడి సీటు దాటి వెళ్లిపోతుంటే ''ఏవండీ సుందరిగారూ!'' అంటూ పిలిచాడు.

''హలో!'' అంటూ అతన్ని పలకరించి ఏంటన్నట్టు చూసింది.

''మీ కష్టాల్ని తలచుకుంటే నాగుండె చెరువౌతోంది. మీభర్త మిమ్మల్ని అనుక్షణం అనుమానంతో పీడిస్తున్నాడా? చెప్పండి. మీకు అన్నయ్య లాంటి వాణ్ణి. మీ కష్టాల్ని నాతో పంచుకోండి'' అంటూ తెగ ఫీలైపోయాడు కామేశం.

''తను లేని సమయంలో తన భర్త ఆఫీసుకొచ్చి కామేశంగారితో ఏదైనా తిక్కతిక్కగా వాగాడా! తన ప్రవర్తనను ఒక కంట కనిపెడ్తుండమని ఏదో వాగే వుంటాడు. లేకపోతే ఈయన ఎందుకిలా మాట్లాడ్తారు?'' అని అనుకోగానే సుందరికి ఒళ్లు మండిపోయింది.

మేఘన

''ఉద్యోగం సద్యోగం లేనివాడ్ని చేసుకుంటే ఇంటిపని, వంటపని చేసుకుంటూ చెప్పినట్టు విని పడుంటాడని పెళ్లి చేసుకుంటే ఇలా నాగురించి చెత్తచెత్తగా వాగుతాడా! ఇంటికెళ్లాక

అంతు చూస్తా! నాలుగురోజులు కడుపు మాడిస్తే చచ్చినట్టు దార్లోకొస్తాడు!'' అంటూ ఆవేశంతో ఊగిపోతూ అక్కడ్నుంచి వెళ్లిపోయింది సుందరి.

''ఛ! సుందరి జీవితాన్ని పాఠకుల హృదయాల్ని కదిలించేలా రాయాలనుకుంటే ఇలా జరిగిందేమిటి'' అనుకుంటూ చాలా బాధపడ్డాడు కామేశం. ట్రాజెడీ కథ రాసే కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసాడు.

ఒకరోజు కామేశం న్యూస్ పేపరు తిరుగేస్తుండగా 'బ్రోతల్ హౌస్‌పై పోలీస్ రైడింగ్' అన్న హెడ్‌లైన్ దగ్గర అతని దృష్టి నిలిచింది. అతనికి వెంటనే ఒక ఐడియా వచ్చింది. వేశ్యావృత్తిలో వున్న ఒక అభాగిని జీవితగాథ కథగా రాస్తే? అనుకోగానే తెగ సంబరపడిపోయాడు. కథలో ఒరిజినాలిటీ కోసం వేశ్యాగృహానికెళ్లి యుక్తవయస్సులో వున్న ఒకమ్మాయిని ఇంటర్వ్యూ చెయ్యాలనుకున్నాడు.

అష్టకష్టాలు పడి మొత్తానికి ఒక అడ్రస్ సంపాదించాడు కామేశం. తమలపాకులు తెగ నమిలేస్తూ ఊయల ఊగుతుండే ఒక లావుపాటి స్త్రీని, మాడా వైపులో అస్తమానం అవసరం వున్నా లేకపోయినా 'అక్కయ్యా' అని పిలుస్తూ వుండే ఒక వ్యక్తిని ఊహించుకుంటూ అక్కడికి అడుగుపెట్టాడు కామేశం. ఇతడిని చూడగానే ఒకతను 'సర్‌గా' అంటూ పిలిచాడు. వెంటనే ఒక పాతికేళ్లమ్మాయి ప్రత్యక్షమైంది. ''రండి సర్'' అంటూ ఆ అమ్మాయి లోపలికి దారి తీసింది.

'ఇప్పుడీ అమ్మాయి వరసగా పది పదిహేనుమంది అమ్మాయిల్ని పిలిచి వాళ్లలో ఒకరిని సెలక్ట్ చేసుకోమంటుందేమో' అనుకున్నాడు కామేశం. కాని, ఆ అమ్మాయి కామేశాన్ని ఒక కంప్యూటర్ దగ్గరకు తీసుకెళ్లింది. 'ఇదేంటి, తనేమన్నా తప్పు అడ్రస్‌కు వచ్చాడా!' అనుకున్నాడు కామేశం. సరళ కంప్యూటర్ కీబోర్డులో ఏవో 'కీ'లను టకటక ఆపరేట్ చేసింది. వెంటనే స్క్రీన్‌పై అమ్మాయిల ఫోటోలు, వాళ్ల వివరాలు ప్రత్యక్షమయ్యాయి.

''మీక్కావలసిన అమ్మాయిని సెలక్ట్ చేస్కోండి సర్'' అంది సరళ వినయంగా. 'మనీష' అనే పద్దెనిమిదేళ్ల అమ్మాయిని చూడగానే కళ్లు చెమర్చాయి కామేశానికి. ''ఇంత చిన్న వయస్సులో ఈ పిల్లకి ఎన్ని కష్టాలో! ఈ అమ్మాయి దీనగాథ తెలుసుకుని కథ రాయాలి'' అని మనస్సులో దృఢంగా నిశ్చయించుకున్నాడు. వెంటనే 'నాకీ అమ్మాయి కావాలి'' అన్నాడు. ''రండి'' అంటూ మనీష దగ్గరకు తీసుకెళ్లింది సరళ.

మనీష కామేశాన్ని నవ్వుతూ గదిలోకి ఆహ్వానించింది.

''లైటుంచేదా లేక తీసేయనా'' అనడిగింది మనీష. ''చూడమ్మా మనీషా! నీతో కాస్త మాట్లాడ్డానికి వచ్చానమ్మా!'' అన్నాడు కామేశం కళ్లు తుడుచుకుంటూ. 'నాతో ఏం మాట్లాడాలి' అన్నట్లుగా చూసింది మనీష.

''ఇంత చిన్న వయస్సులో నీకెన్ని కష్టాలొచ్చాయి తల్లీ! భగవంతునికి నీపై ఎందుకింత చిన్నచూపో నాకర్థం కావట్లేదు. నీకిన్ని కష్టాలు ఎలా వచ్చాయో చెప్పమ్మా! ఎవడైనా నిన్ను ప్రేమిస్తానంటూ మోసం చేసి వీళ్లకు అమ్మేసాడా? లేక నీ భర్త తాగడానికి డబ్బుల్లేక నిన్ను అమ్మేసాడా? చెప్పు తల్లీ చెప్పు'' అన్నాడు కామేశం ఎమోషనల్‌గా.

''ఇక్కడికొచ్చి తల్లీ, చెల్లీ అనే వాడు ఖచ్చితంగా..అయివుంటాడు. అంటే నువ్వు కూడా'' అంటూ పకపకా నవ్వేసింది మనీష.

తనని ఆమె అలా హేళన చెయ్యడం అవమానకరంగా అనిపించినా అంతలోనే సర్దుకుని, ''నేను కథా రైటర్ని. విషాదకరమైన నీ గతాన్ని కథగా వ్రాయాలనుకుంటున్నాను'' అన్నాడు. ఇంతవరకూ ఒక్క కథ కూడా రాయకపోయినా రైటర్నని అంటేగాని ఆమె గతాన్ని చెప్పదనుకుని అలా చెప్పాడు కామేశం. కానీ మనీష ''నువ్వు రైటర్‌వైతే నాకేంటి, క్లీనర్‌వైతే నాకేంటి. నా గతాన్ని నీకు చెప్తే నాకేంటి లాభం?'' అని ప్రశ్నించింది.

''వేశ్యలంటే చిన్నచూపు చూసే ఈ సమాజానికి వాళ్లు కూడా మనుషులేనని, వాళ్లకూ ఒక మనసుంటుందని, అందులో వాళ్ల విషాదగాథ దాగుంటుందని తెలియజేస్తాను. అందువల్ల సమాజం మిమ్మల్ని అసహ్యించుకోకుండా సానుభూతి చూపిస్తుంది'' అంటూ గాఢంగా ఊపిరి పీల్చాడు కామేశం.

''అరె! సానుభూతెవడిక్కావాలి. బ్రతకడానికి డబ్బుగావాలిగానీ సానుభూతేం చేస్కుంటాం!'' అంది మనీష ఆశ్చర్యంగా.

ఇక లాభం లేదనుకుని, ''సరే అయితే, నీకు డబ్బిస్తాను. నీ ఫ్లాష్‌బ్యాక్ చెప్తావా?'' అనడిగాడు.

''అట్లడుగు చెప్తా'' అని సీలింగ్ వంక చూస్తూ గతాన్ని చెప్పసాగింది. ''ఒకప్పుడు నేను నాలుగిళ్లలో పాచిపని చేస్కుంటూ బ్రతికేదాన్ని. ఒకరోజు నా ఫ్రెండు సోనియా ''ఒసే మంగమ్మా! ఎందుకే ఇట్లా కష్టపడతావు? పాచి పని చెయ్యడం వల్ల నీ గ్లామర్ చూడు ఎలా పాడైపోయిందో! నీ మొహం చూడు ఎలా జిడ్డుగా తయారయ్యిందో. నామాట విని నాతోరా. దర్జాగా కాలుమీద కాలేస్కుని బ్రతకవచ్చు. హాయిగా సినిమా యాక్టర్‌లా స్నోలు పూసుకుంటూ, సెంట్లు రాసుకుంటూ వుండచ్చు అన్జెప్పి నన్నిక్కడికి తీసుకొచ్చింది. అప్పట్నుంచీ డబ్బుకు కొరత లేకుండా హాయిగా వుంటున్నా'' అంటూ చెప్పడం ముగించింది.

అంతా విన్న కామేశం ''ఇంతకీ మంగమ్మెవరు?'' అనడిగాడు.

''నేనే! నా అసలు పేరు మంగమ్మ. మోడ్రన్‌గా వుంటుందని సోనియా నా పేరును మనీషగా మార్చింది. అది సుబ్బమ్మ నుండి సోనియాగా మారిపోయాక ఈ వ్యాపారంలో దానికి బాగా కలిసొచ్చిందట. అందుకే నాపేరు కూడా అదే మార్చేసింది'' అంది మనీష అనబడే మంగమ్మ.

ఏదేదో ఊహించుకున్న కామేశానికి ఆమె ఫ్లాష్‌బాక్ విన్నాక నోట మాట రాలేదు.

''నాకథ విన్నావుగా! ఇక నా డబ్బు నాకిచ్చెయ్'' అంది మనీష. ఇక తప్పదన్నట్టు వందరూపాయల నోటు తీసిచ్చాడు.

''ఏంటీ ముష్టేస్తున్నావా? కష్టపడి నా కథంతా చెప్తే వందిస్తావా!'' అంటూ అతని పర్సు లాక్కుని అందులో వున్న డబ్బంతా తీసేసుకుని ఖాళీ పర్సు అతని చేతిలో పెట్టింది. ఇక చేసేదేం లేక కాళ్లీడ్చుకుంటూ అక్కణ్ణుంచి బయటపడ్డాడు కామేశం.

తన జన్మకి ఒక మంచి ట్రాజెడీ కథను రాయలేడనుకోగానే దుఃఖం ముంచుకొచ్చింది కామేశానికి. ఖాళీ పర్సుతో ఇంటికెళ్తే కమల తనను చావగొడ్తుందనుకోగానే చెమట్లు పట్టేసాయతనికి. చిల్లరేమైనా వుందేమోనని జేబులు తడిమాడు. ముష్టిదాని విజిటింగ్ కార్డు చేతికి తగిలింది.

'హమ్మయ్య! ఈ ముష్టిదాని దగ్గర అప్పు తీసుకుంటే ప్రస్తుతానికి గండం గట్టెక్కుతుంది' అనుకుని రిలీఫ్‌గా ఫీలయ్యాడు. ఆ కార్డుతీసి చూసాడు. అయితే ఈ టైంలో రాములవారి గుడి దగ్గర వుంటుందన్నమాట' అనుకుంటూ గుడి వైపు దారితీసాడు కామేశం.

★

